# U-29-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## సాంఘికశాస్త్రం - పేపర్ - 1

## తెలుగు మీడియం

## పార్టు - ఎ & బి

తరగతి : 9 (గరిష్ఠ. మార్కులు : 40) సమయం : 2.45 ని॥

విద్యార్థులకు సూచనలు :


1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 30 సమయం : 2 గం॥లు

## పార్ట్ - ఎ

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. $4 \times 1 = 4$

1. భారతదేశంలోని ఏవైనా రెండు పంటకాలాలు రాయండి.
2. జలభాగాలలో లవణీయతని ప్రభావితం చేసే రెండు అంశాలేవి ?
3. విద్యార్థిగా భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి నీవు చేయదగిన రెండు పనులు ఏవి
4. 

పక్క పటంలో గుర్తించబడిన ప్రాంతాలలో పండే ప్రధాన పంట ఏది?

| Turn Over

## సెక్షన్ - II

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 5 × 2 = 10

5. వాతావరణం మరియు శీతోష్ణస్థితి మధ్య భేదములేవి?

6. "మానవ కార్యకలాపాలైన గనుల తవ్వకం, ఇటుకలు, సిమెంటుతో నగరాల నిర్మాణం, వ్యవసాయం, మరియు ఆనకట్టలు నిర్మించడం వంటివి శిలావరణాన్ని ప్రభావితం చేస్తాయి" – వ్యాఖ్యానించండి.

7. "హరిత విప్లవం వలన చాలా ప్రాంతాలలో భూసారం తగ్గి, రైతుల ఖర్చు పెరిగింది" – ఈ వ్యాఖ్యతో ఏకీభవిస్తున్నారా? వివరించండి.

8. వెజినర్ మహాఖండమైన పాంజియా రెండు ఖండాలుగా విడిపోయిందని ప్రతిపాదించాడు – అవి 1) లారెన్షియా, 2) గోండ్వానా భూమి మీద ప్రస్తుతం ఉన్న రూపం, స్థానంలోకి రావడానికి ఖండాలకు కొన్ని మిలియన్ల సంవత్సరాలు పట్టింది.

| |
|---|
| 1) లారెన్షియా: ఉత్తర అమెరికా, గ్రీన్‌లాండ్, భారత ఉపఖండానికి ఉత్తరంగా ఉన్న యురేషియా మొత్తం. |
| 2) గోండ్వానా : దక్షిణ అమెరికా, ఆఫ్రికా, మడగాస్కర్, భారతదేశం, అరేబియా, మలేషియా, తూర్పు ఇండీస్, ఆస్ట్రేలియా, అంటార్కిటికా |

పైన ఉన్న సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి

ఎ) గోండ్వానా నుండి ఏర్పడి, ప్రస్తుతం ఆసియా ఖండంలో భాగంగా ఉన్న ఏవైనా రెండు భూభాగాలను పేర్కొనుము?

బి) ప్రస్తుత యూరప్ ఏ భాగం నుండి ఏర్పడింది?

9. 'సముద్రాలు మానవ జీవితాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి'?

## సెక్షన్ - III

సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.
3. ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు కలదు. 4 × 4 = 16

10. ఎ) నీటి చక్రంలోని వివిధ దశలను వివరించండి.

(లేదా)

బి) భూమి అంతర్గత నిర్మాణం గూర్చి వివరించండి.

[ Contd... 3rd

11. ఎ) 'వాతావరణ మార్పు' సమకాలీన ప్రపంచంపై ఎటువంటి ప్రభావాలను చూపుతోందో తెల్పండి?

(లేదా)

బి) ప్రస్తుతం భారతదేశ వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మీరు చేసే సూచనలేవి?

12. ఎ) పట్టికను పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

| రైతుల రకం మరియు వారు సాగుచేసే భూమి పరిమాణం | ఎంతమంది రైతులు? | | వారిచే సాగు చేయబడుతున్న భూమి పరిమాణం | | రైతులచే సాగు చేయబడుతున్న సగటు భూమి విస్తీర్ణం (ఎకరాలలో) |
|---|---|---|---|---|---|
| | సంఖ్య (లక్షలలో) | శాతం % | భూమి (లక్షల ఎకరాల్లో) | శాతం | |
| ఉపాంతం (2.5 ఎకరాలు) | 924 | 67.05 | 875 | 22.25 | 0.95 |
| చిన్న (2.6 నుండి 5 ఎకరాలు) | 247 | 17.92 | 868 | 22.08 | 3.51 |
| ఉప మధ్యతరగతి (5.1 నుండి 10 ఎకరాలు) | 138 | 10.01 | 927 | 23.58 | 6.72 |
| మధ్య తరగతి (10.1 నుండి25 ఎకరాలు) | 59 | 4.28 | 833 | 21.19 | 14.12 |
| పెద్ద రైతులు (25 ఎకరాల కంటే ఎక్కువ) | 10 | 0.73 | 429 | 10.91 | 42.9 |
| మొత్తం | 1378 | 100.00 | 3932 | 100.00 | 2.85 |

ఎ) పై పట్టికను అనుసరించి ఎవరు పెద్ద రైతులుగా పరిగణించబడతారు?

బి) ఏ రకమైన రైతుల సంఖ్య ఎక్కువగా ఉంది?

సి) భారతదేశంలో రైతులచే సాగుచేయబడుతున్న మొత్తం భూమి ఎంత?

డి) ఉపాంత రైతులచే సాగుచేయబడుతున్న సగటు భూమి విస్తీర్ణం ఎంత?

(లేదా)

బి) పట్టికను పరిశీలించి క్రింద ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| పొరపేరు | విస్తరణ | లక్షణములు |
|---|---|---|
| ట్రోపో ఆవరణం | 13 కి.మీ. వరకు | మొత్తం వాతావరణ మార్పులన్నీ ఈ పొరలోనే జరుగుతాయి. పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. |
| స్ట్రాటో ఆవరణం | 50 కి.మీ. వరకు | ఈ పొరలో మబ్బులు, తుఫానులు వంటివి ఉండవు. కనుక జెట్ విమానాలు ఎగరడానికి అనువుగా ఉంటుంది. ఓజోన్ పొర ఉండడం ఒక ముఖ్యమైన అంశం. ఎత్తుకు పోయే కొలదీ ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. |
| మిసో ఆవరణం | 80 కి.మీ. ఎత్తు వరకు | విశ్వంలోనుంచి ఉల్కలు ఈ పొరలోకి ప్రవేశించగానే కాలిపోతాయి. ఎత్తుకు పోయే కొలదీ ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. |
| థర్మో ఆవరణం | 400 కి.మీ. ఎత్తు వరకు | ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతాయి. ఇక్కడ ఉండే అయాన్లు విద్యుదావేశం కలిగి ఉంటాయి. భూమి నుంచి ప్రసారితమయ్యే రేడియో తరంగాలు అయాన్ల వలన భూమికి పరావర్తనం చెందుతాయి. |
| ఎక్సో ఆవరణం | 400 కి.మీ. – ఆపైన | ఇది వాతావరణంలో పై పొర. అత్యంత ఎత్తులో ఉండే ఈ పొర గురించి మనకి తెలిసింది తక్కువ. |

ఎ) జెట్ విమానాలు ఎగరడానికి స్ట్రాటో ఆవరణం ఎందుకు అనుకూలం?

బి) అత్యంత ఎత్తులోగల పొర ఏది?

సి) అయాన్లు ఏ పొరలో ఉంటాయి?

డి) ఏ పొరలో అవపాతం, తుఫానులు సంభవిస్తాయి?

13. Part - B లో మీకివ్వబడిన ప్రపంచ పటంలో కింది దేశాలను గుర్తించుము.

ఎ) (1) న్యూజిలాండ్ (2) భారతదేశం (3) బ్రెజిల్ (4) చైనా

**(లేదా)**

బి) (1) పెద్ద ఖండము

(2) అత్యల్ప లవణీయత గల జలభాగం

(3) మెరియానా అగాధంగల మహాసముద్రము

(4) ప్రపంచంలో పెద్ద ఎడారి

Regd.No. [ ]  **U-29-B**  Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)
## సాంఘికశాస్త్రం - పేపర్ - 1
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

తరగతి : 9  (గరిష్ఠ. మార్కులు : 20)  సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణం | AS 1 16M | | | | | AS 2 4M | | AS 3 6M | | AS 4 4M | AS 5 6M | | | AS 6 4M | | | మొత్తం 40 | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 | 2 | 5 | 10 | 14-29 | 6 | 7 | 8 | 12 | 11 | 4 | 13 | 30-31 | 3 | 9 | 32-33 | 33 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ............................................ క్రమ సంఖ్య : ............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు ½ మార్కు  **20 × ½ = 10**

14. పూర్తిగా ఉత్తరార్ధగోళంలో విస్తరించివున్న ఖండం ఏది? ( )
    ఎ) ఆస్ట్రేలియా  బి) దక్షిణ అమెరికా  సి) ఆసియా  డి) ఐరోపా
15. ఏ రెండు భూ ఫలకాలు నెట్టుకోవటం వల్ల హిమాలయ పర్వతాలు ఏర్పడ్డాయి? ( )
    ఎ) ఇండో – ఆస్ట్రేలియన్ ఫలక  బి) ఇండో – ఆఫ్రికన్ ఫలక
    సి) ఇండో – అరేబియన్ ఫలక  డి) ఇండో – యురేషియా ఫలక
16. కొరియాలిస్ ప్రభావానికి గల కారణం ( )
    ఎ) సూర్యుని చుట్టూ భూమి పరిభ్రమించుట
    బి) భూమి తన అక్షంపై తాను తిరగడం
    సి) భూమి చుట్టూ చంద్రుడి పరిభ్రమణం
    డి) భూమి యొక్క గురుత్వాకర్షణ శక్తి
17. దక్కన్ పీఠభూమిలో ఆంధ్రప్రదేశ్ కలదు. దక్కన్ పీఠభూమి ఏర్పడడానికి కారణం ( )
    ఎ) నదులచే శిలలు శైథిల్యం చెందుట వలన
    బి) గాలిచే ఇసుక రేణువులు మేటవేయుట వలన
    సి) అగ్నిపర్వత విస్ఫోటనంతో వెలువడిన లావా వలన
    డి) భూకంపాలచే కొండచరియలు విరిగి పడడం వలన

[ Turn Over

18.  పుట్టగొడుగు రాళ్ళు ప్రధానంగా ఇక్కడ ఏర్పడతాయి? ( )


ఎ) ఎడారి బి) సముద్రం

సి) హిమానీనదాలు డి) నదీలోయలు

19. చలి నుండి రక్షించుకోవడానికి కొన్ని జంతువులు మందపాటి చర్మం, ఒత్తైన బొచ్చు కలిగి ఉంటాయి. ఈ రకమైన జంతువులను సామాన్యంగా ఏ వృక్షజాలం గల ప్రాంతాలలో మీరు చూడగలరు? ( )

ఎ) మధ్యధరా వృక్షజాలం బి) సతత హరితారణ్యాలు

సి) టండ్రా డి) సవన్నా గడ్డిభూములు

20. 

పక్క చిత్రంలో భూపటలాన్ని సూచించే సంఖ్య ఏది? ( )

ఎ) 1 బి) 2

సి) 3 డి) 4

21. అట్లాస్‌లో ఆగ్రా యొక్క ఉనికిని ఇలా చూపించారు? ( )

| ఆగ్రా | ఇండియా | 27°.17N | 78°.08 E |

పైన ఇవ్వబడిన సమాచారంలో వృత్తముచే గుర్తించబడినది దేనిని తెలియజేస్తుంది?

ఎ) పేజీ నెంబరు బి) అక్షాంశములు సి) రేఖాంశములు డి) ఎత్తు

22. ఉష్ణమండల ఆకురాల్చే అడవుల్లోని చెట్లు ఎండాకాలంలో ఎందుకు ఆకులు రాలుస్తాయి ( )

ఎ) ఎరువును పొందుటకు బి) నీటిని పొదుపు చేసుకొనుటకు

సి) మరిన్ని కొమ్మలను పెంచుకొనుటకు డి) వాటి వేర్లను పెంచుకొనుటకు

23. క్రింది వానిలో వర్షాధార వ్యవసాయానికి సరిపడని పంట ( )

ఎ) జనుము, వరి బి) రాగులు, పప్పుధాన్యాలు

సి) వేరుశనగ, సజ్జలు డి) జొన్నలు, సోయాబీన్స్

24. భూమి మీదగల మంచినీటిలో అధికభాగం ఏ రూపంలో ఉంది? ( )

ఎ) నదులు మరియు సరస్సులు బి) మంచు గడ్డలు మరియు మంచు

సి) భూగర్భ జలం డి) తేమ

25. ప్రపంచ పవనాలకు ఉదాహరణ ( )

ఎ) పశ్చిమ పవనాలు బి) నైరుతి ఋతుపవనాలు

సి) సముద్రపు గాలులు డి) లూ పవనాలు

26. జతపరచండి. ( )

a) నాగార్జున సాగర్ – i) హిమాచల్ ప్రదేశ్

b) భాక్రానంగల్ – ii) ఆంధ్రప్రదేశ్

c) హీరాకుడ్ – iii) ఒడిషా

ఎ) a - iii, b - ii, c - i బి) a - ii, b - i, c - iii

సి) a - i, b - iii, c - ii డి) a - i, b - iii, c - ii

[ Contd... 3rd

27. కింది వాక్యాలను చదవండి: ( )

1) ఉత్తరార్థ గోళంలో ఉన్నత అక్షాంశాలవద్ద, ఎత్తైన ప్రాంతాలలో కన్పిస్తాయి.
2) పొడవైన మెత్తటి కలపనిచ్చే చెట్లు కలిగి – ఈ కలప కలపగుజ్జు, అగ్గిపెట్టెలు, ప్యాకేజింగ్ పెట్టెల తయారీకి ఉపయోగిస్తారు.
3) చిర్, పైన్, సెడార్ ఈ ప్రాంతంలో పెరిగే ముఖ్యమైన చెట్లు

పై వాక్యాలు ఏ అడవుల గురించి వివరిస్తున్నాయి.

ఎ) మధ్యధరా బి) టండ్రాలు సి) శృంగాకార అడవులు డి) సతత హరిత అడవులు

28. 'అరబికా' అనే రకం ఏ పంటకు సంబంధించినది? ( )


ఎ) గోధుమ బి) కాఫీ సి) టీ డి) ప్రత్తి

29. గాలి, నీటి ప్రభావంచే ఏర్పడే భూస్వరూపాలను 'మూడవ శ్రేణి భూస్వరూపాలంటారు' ( )

కింది వాటిలో మూడవ శ్రేణి భూస్వరూపాలకి సంబంధించినది జత:

ఎ) ఖండములు, సముద్రములు బి) ఖండములు, పర్వతములు
సి) పీఠభూములు, జలపాతాలు డి) డెల్టా, లోయెస్ మైదానం

30-31 ప్రశ్నలకు పటం ఆధారంగా సమాధానం గుర్తించండి.




30. పసిఫిక్ అగ్నివలయుల సరిహద్దులలో లేని ఖండం ( )

ఎ) దక్షిణ అమెరికా బి) ఆసియా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా

31. పసిఫిక్ మహాసముద్రం అంచున ఎక్కువ క్రియాశీలక అగ్నిపర్వతాలు ఉండడానికి కారణం ( )

ఎ) ఇది నదీ పరివాహక ప్రాంతం బి) భూ ఫలకల సరిహద్దులు ఉండడం
సి) లోతైన సముద్రం డి) నీరు, భూమి కలిసే ప్రాంతం

32. నైఋతి ఋతుపవనాల వలన ఇటీవల తీవ్ర వరదలు సంభవించిన రాష్ట్రం ( )

ఎ) రాజస్థాన్ బి) కేరళ సి) ఆంధ్రప్రదేశ్ డి) కర్ణాటక

33. భారతదేశంలో మొట్టమొదటి పూర్తి సేంద్రియ వ్యవసాయ రాష్ట్రం ( )

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం సి) అస్సాం డి) కేరళ

**| Turn Over**

U-29-B

# DISTRICT COMMON EXAMINATION BOARD

**Name** ........................................................................ **Section** .......... **No.** .........

